సత్యనారాయణశర్మను సన్మానిస్తున్న విద్వత్సభ ప్రతినిధులు

వచ్చే ఏడాది పండుగలు ఖరారు

యాదగిరిగుట్టలో విద్వత్సభ

యాదగిరిగుట్ట, జూలై 28: రాబోయే శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో(2025) పండుగల జాబితాను ఖరారు చేశారు. యాదగిరిగుట్టలోని శ్రీహయగ్రీవ గాయత్రి ఆశ్రమం, లక్ష్మీనృసింహ వేదవిద్యాలయంలోని ఐనవోలు అనంతమల్లయ్య సిద్ధాంతి ప్రాంగణంలో తెలంగాణ విద్వత్సభ అష్టమ వార్షిక విద్వత్సమ్మేళనం-2024 రెండు రోజులపాటు వైభవోపేతంగా సాగింది. పండితులు, ప్రముఖ సిద్ధాంతులు, ప్రధానార్చకులు, పురోహితులు ఆదివారం ముగింపు పలికారు. భద్రకాళి దేవస్థాన ధర్మకర్త శేషుశర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తూండ్ల కమలాకరశర్మ ధర్మశాస్త్ర విషయాలను ప్రవచించారు. జ్యోతిష్య పండితులు, సిద్ధాంతులతో విద్వద్గోష్ఠి నిర్వహించారు. పాండురంగ ఆశ్రమ నిర్వాహకులు అప్పాల సత్యనారాయణశర్మ, ఓరుగంటి మనోహరశర్మ సిద్ధాంతి, హయగ్రీవ గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు, యాదగిరిగుట్ట దేవస్థాన ప్రధానార్చకుడు నల్లన్‌థీఘశ్ లక్ష్మీనరసింహాచార్యులను సత్కరించారు. కార్యక్రమానికి చంద్రశేఖర్‌శర్మ అధ్యక్షత వహించగా విద్వత్సభ సలహాదారులు ఆకెళ్ల జయకృష్ణ శర్మ, ఉపాధ్యక్షుడు శ్రీమాన్ తి.న.చ.సం. కృష్ణమాచార్య సిద్ధాంతి, ప్రధాన కార్యదర్శి దివ్యజ్ఞాన సిద్ధాంతి, సంయుక్త కార్యదర్శి గాడిచర్ల నాగేశ్వరశర్మ సిద్ధాంతి, చికిలి లక్ష్మీ వెంకటేశ్వరశాస్త్రి సిద్ధాంతి, శృంగేరి ఆస్థాన పండితులు, పౌరాణికులు బాచంపల్లి సంతోష్ కుమారశాస్త్రి, ఈవో భాస్కర్‌రావు, చైర్మన్ నరసింహమూర్తి పాల్గొన్నారు.

'విశ్వావసు'లో ముఖ్య పండుగలు ఇలా...

2025 మార్చి 3న ఉగాది, ఏప్రిల్ 6న శ్రీరామనవమి, ఏప్రిల్ 30న అక్షయ తృతీయ, డోలా గౌరీవ్రతం, మే 10న స్మార్త నృసింహజయంతి, శని త్రయోదశి, మే 11న వైష్ణవ నృసింహజయంతి, అగ్ని కర్తరీ ప్రారంభం, మే 22న హనుమజ్జయంతి, జూలై 6న సర్వేషాం ఏకాదశి(తొలి ఏకాదశి), అగస్టు 8న వరలక్ష్మీ వ్రతం, ఆగస్టు 16న కృష్ణాష్టమి, ఆగస్టు 27న వినాయక చతుర్థి, సెప్టెంబర్ 21న మహాలయ అమావాస్య, అక్టోబర్ 22న దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం, అక్టోబర్ 30న దుర్గాష్టమి(బతుకమ్మ పండుగ), నవంబర్ 1న మహార్నవమి, నవంబర్ 2న విజయదశమి, నవంబర్ 19న నరక చతుర్థశి, నవంబర్ 20న దీపావళి, ధనలక్ష్మి పూజ, 21న కేదార వ్రతం, డిసెంబర్ 16న ధనుర్మాస వ్రతారంభం, 2026లో జనవరి 14న భోగి, మకర, 15న సంక్రాంతి, జనవరి 23న వసంత పంచమి, జనవరి 25న రథ సప్తమి, ఫిబ్రవరి 15న మహా శివరాత్రి, మార్చి 3న హోలి పండుగలను జరుపాలని నిశ్చయించారు.

పుష్కర : 2025 మే 14 వైశాఖ బుధవారం రాత్రి 10.35 గంటలకు సరస్వతి నదీ ప్రవేశం. (పుష్కర స్నానారంభం గురువారం అరుణోదయ వేళ నుంచి)

మూఢ్య నిర్ణయం : 2025 జూన్ 9న, జ్యేష్ఠ శుద్ధ సోమవారం నుంచి జూలై 9న,అషాఢ శుద్ధ బుధవారం వరకు గురు మౌఢ్యం. 2025 డిసెంబర్ 26న, మార్గశిర బుధవారం నుంచి 2026 ఫిబ్రవరి 17 మాఘ మంగళవారం వరకు శుక్ర మౌఢ్యం

గ్రహణములు : 2025 సెప్టెంబర్ 7న, భాద్రపద శుద్ధ ఆదివారం చంద్రగ్రహణం. 2026 మార్చి 3న, ఫాల్గుణ శుద్ధ ముంగళవారం చంద్రగ్రహణం

నజీర్ ఇంటికి కరెంట్ కనెక్షన్ పునరుద్ధరణ

'నమస్తే తెలంగాణ' కథనానికి ట్రాన్స్‌కో అధికారుల స్పందన

నజీర్ ఇంటికి విద్యుత్తు కనెక్షన్ ఇస్తున్న ట్రాన్స్‌కో సిబ్బంది

సూర్యాపేట, జూలై 28 (నమస్తే తెలంగాణ): సూర్యాపేట పట్టణంలోని నిర్మలా దవాఖాన వద్ద నివాసముంటున్న దివ్యాంగుడు నజీర్ ఇంటికి విద్యుత్తు అధికారులు కనెక్షన్‌ను పునరుద్ధరించారు. నజీర్ ఇంటికి అధిక కరెంట్ బిల్లు రావడంతో ఆయన మొత్తం కట్ట లేదు. దాంతో సిబ్బంది కనెక్షన్‌ను తొలగించారు. ఈ ఘటనపై ఆదివారం 'నమస్తే తెలంగాణ'లో 'గృహజ్యోతికి గ్రహణం' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇందుకు ట్రాన్స్‌కో అధికారులు స్పందించారు. ఉదయం నజీర్ ఇంటికి వచ్చి వివరాలు తెలుసుకొని వెంటనే కరెంట్ కనెక్షన్ ఇచ్చారు. 24 గంటల్లోపే తన సమస్య పరిష్కారమవడంతో నజీర్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. తమ సమస్యను వెలుగులోకి తెచ్చిన నమస్తే తెలంగాణ పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయమై ఆదివారం సూర్యాపేటలోని ఎస్ఈ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ట్రాన్స్‌కో ఎస్ఈ పాల్‌రాజ్ మాట్లాడుతూ.. 200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్తు వినియోగిస్తేనే బిల్లు వస్తుందని, లేకుంటే జీరో బిల్లు వస్తుందని తెలిపారు. బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. నజీర్ 2023 డిసెంబర్ నుంచి బిల్లులు చెల్లించడం లేదని, దాంతో ఆయన బిల్లు ఎక్కువగా ఉందని, కొంత కొంత చెల్లిస్తున్నాడని తెలిపారు.

అప్పులబాధతో కౌలు రైతు ఆత్మహత్య

రామిరెడ్డి (ఫైల్)

బూర్గంపాడు, జూలై 28: అప్పుల బాధ తాళలేక, వాటిని తీర్చే మార్గం కనిపించక ఓ యువ కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఆదివారం భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర గ్రామంలో చోటుచేసుకుంది. బంజర గ్రామానికి చెందిన నలుగూరి రామిరెడ్డి (35) రెండేండ్ల క్రితం రూ.12 లక్షలతో గ్రామంలో ఎకరం పొలాన్ని కొనుగోలు చేశాడు. అందుకు కొంత అప్పు తెచ్చాడు. దానికితోడు ఆ పొలం పక్కనే మరో మూడు ఎకరాలను కౌలుకు తీసుకున్నాడు. ఆ మొత్తం పొలంలో వరి పంటను సాగుచేస్తున్నాడు. పొలం కొనుగోలు చేసినందుకు అయిన అప్పుతోపాటు కౌలుకు తీసుకున్న పొలంలో పంటను సాగు చేసేందుకు కూడా మరి కొంత అప్పు చేశాడు. ఆర్థిక సమస్యల కారణంగా కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో అప్పుల బాధలు ఎక్కువై మనస్తాపానికి గురయ్యాడు. ఆదివారం తన భార్య వరలక్ష్మి వరి నాట్లు వేసేందుకు వెళ్లిన తర్వాత ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లి వివరాలు సేకరించారు. అప్పుల బాధతోనే ఆత్మహత్య చేసుకున్నట్టు కుటుంబీకులు తెలిపారు.

మొబైల్ల రికవరీలో రెండో స్థానానికి తెలంగాణ

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ): మొబైల్ ఫోన్ల రికవరీలో దేశంలోనే నిరుడు మొదటిస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం ఆరు నెలల్లో రెండో స్థానానికి దిగజారింది. రాష్ట్ర పోలీసులు 2024 జనవరి 1 నుంచి 2024 జూలై 25 వరకు 21,193 మొబైల్ పరికరాలను రికవరీ చేశారు. మొబైల్ దొంగతనాలను అరికట్టడానికి సీఈఐఆర్ పోర్టల్‌ను అధికారికంగా 2023 మే 17న దేశవ్యాప్తంగా ప్రారంభించగా, తెలంగాణలో అదే ఏడాది ప్రయోగాత్మకంగా ప్రారంభించినట్టు డీజీపీ జితేందర్ తెలిపారు. 8 రోజుల్లోనే 1,000 పరికరాలను రికవరీ చేసి, వాటిని ఫిర్యాదుదారులకు అప్పగించినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రోజూ సగటున 82 మొబైళ్లను రికవరీ చేస్తున్నారు. మొదటి 189 రోజుల్లో 10,000 ఫోన్లు, 291 రోజుల్లో 20 వేలు, ఏడాదిలో 30 వేలు, 459 రోజుల్లో 37 వేల ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అత్యధికంగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 3,808 ఫోన్లు, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 2,174, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 2,030 మొబైల్ పరికరాలను రికవరీ చేసినట్టు డీజీపీ తెలిపారు.

'వరల్డ్ హెరిటేజ్ వలంటీర్'కు దరఖాస్తులు

వెంకటాపూర్, జూలై 28: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్ప దేవాలయ ప్రాంగణంలో కాకతీయ హెరిటేజ్ ఆధ్వర్యంలో అక్టోబర్‌లో నిర్వహించనున్న వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ క్యాంపెయిన్‌కు యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేంద్ర పురావస్తుశాఖ, తెలంగాణ టూరిజం, ఇంటాక్, ఐకోమస్ ఇండియా సహకారంతో వలంటీర్ క్యాంపెయిన్‌నను 'వర్కింగ్ ఆన్ ద ఫ్యూచర్' అనే థీమ్‌తో నిర్వహించనున్నారు. చరిత్ర, కళలు, ఆర్కియాలజీ, ఆర్కిటెక్చర్, సివిల్ ఇంజినీరింగ్, జియాలజీ బ్యాక్‌గ్రౌండ్‌తో డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏండ్లలోపు వారు అర్హులు. www. kakatiyaheritagetrust.orgలో కానీ, https://whc.unesco. org/en/volunteers 2024 యునెస్కో వెబ్‌సైట్‌లో కానీ దరఖాస్తు చేసుకోవాలి. చివరి తేదీ ఆగస్టు 15 కాగా, ఆగస్టు 20న 40 మందిని ఎంపిక చేస్తారు. వీరిలో విదేశీయులు 10, స్వదేశం నుంచి 30 మందిని ఎంపిక చేస్తారు. వివరాలకు పాండురంగారావు నంబర్ 9989537268, ట్రస్టు సభ్యుడు శ్రీధర్‌రావు నంబర్ 9441280606ను సంప్రదించవచ్చు.

సంగ్రహాలయంలో అపురూప జైన శిల్పాలు

కొలనుపాక జైన దేవాలయ ప్రాంగణంలో కల్యాణి చాళుక్యుల నాటి జైనశిల్పాలు

హైదరాబాద్, జూలై 28(నమస్తే తెలంగాణ) : కొలనుపాకలోని ప్రసిద్ధ జైన దేవాలయ ప్రాంగణంలో ఉన్న జైనశిల్ప సంగ్రహాలయంలో వందలోపు శిల్పాలు, శాసనాలు ఉన్నాయని, ఇవి ఎంతో అపురూపమైనవని కొత్త తెలంగాణ చరిత్ర బృందం తెలిపింది. వీటిలో జైనముఖి స్తంభాలు, జైన స్తూప ప్రతిమ, యక్షిణులు, గురువులు, తీర్థంకరులు, బాహుబలి విగ్రహాలు ముఖ్యమైనవని పేర్కొన్నది. సంగ్రహాలయం బయట కనిపించిన ఓ రాతిస్తంభంపై జైన మహావీరుడు, వ్యాస పీఠానికి ఎదురుగా వ్యాఖ్యాన ముద్రలో కూర్చున్న జైన గురువు ప్రతిమలు ఉన్నాయని, శాసనాల్లోని లిపిని బట్టి ఇవి కల్యాణి చాళుక్యుల కాలం (10,11వ శతాబ్దాలు) నాటివని తెలుస్తున్నదని బృందం సభ్యులు వెల్లడించారు. ఇలాంటి శిల్పాలు హన్మకొండ పద్మాక్షిగుట్టతోపాటు రాయచూరులో ఉన్నాయని, అప్పట్లో విద్య, వైద్యం అందరికీ ఉచితంగా అందించినట్టు శాసనాలు, జైన సాహిత్యం ద్వారా తెలుస్తున్నదని, శాసనాల ద్వారా లభించిన ఆధారంగా కొలనుపాక కూడా జైన విద్యా కేంద్రం అయ్యుండొచ్చని వారు అభిప్రాయపడ్డారు.

విల్లాలు నిర్మిస్తామని రూ. 15 కోట్లు వసూలు

- భవిష్య, ఎన్ఎస్ఏ సంస్థల ప్రీలాంచ్ మోసం
- ఏడాది గడిచినా ప్రారంభం కాని పనులు
- సీసీఎస్‌లో బాధితుల ఫిర్యాదు

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 28 (నమస్తే తెలంగాణ): విల్లాలు నిర్మిస్తామని భారీగా అడ్వాన్స్‌లు తీసుకున్నారు. రోజులు గడుస్తున్నా నిర్మాణాలు చేపట్టకపోగా, ఆ స్థలం వాళ్లది కాదని తెలిసి బాధితులు పోలీసులను ఆశ్రయించారు. 17ఎకరాల్లో విల్లాలు నిర్మిస్తామని కస్టమర్ల నుంచి రూ.15 కోట్లు వసూలు చేసిన రియల్ ఎస్టేట్ నిర్వాహకులపై బాధితులు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. అమీర్‌పేట్‌కు చెందిన భవిష్య రియల్టర్స్ బాబురావు, శేఖర్‌రావు, వెంకటరమణారావు, బంజారాహిల్స్‌కు చెందిన ఎన్ఎస్ఏ అవెన్యూ నిర్వాహకులు కోనేరు వెంకటవినయ్ కలిసి మహేశ్వరం మండలం గొల్లూరు పరిధిలో 17ఎకరాల్లో విల్లాలు నిర్మిస్తున్నట్టు ప్రకటించారు. విషయం తెలుసుకున్న దూలపల్లికి చెందిన సురభి అశోక్‌రావు తన స్నేహితులు, బంధువులు కలిసి భవిష్య రియల్టర్స్‌ను కలిసి విల్లాలపై ఆరా తీశారు. ఒక్కో విల్లా రూ.1.70కోట్లని, 450 గజాల్లో 4,250 చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మిస్తామని చెప్పారు. దీంతో జనవరి 1, 2023న లక్ష బయనా ఇచ్చి, సంవత్సరంలోపు రూ.50 లక్షలు చెల్లించారు. మూడేండ్లలో విల్లా నిర్మింలా ఒప్పందం చేసుకున్నారు. 6 నెలల తర్వాత బాధితులు విల్లాలపై ఆరా తీశారు. తమకు చూపించిన స్థలం బిల్డర్లది కాదని తెలుసుకున్నారు. స్థలం అసలు యజమానిని సంప్రదించగా..సర్వే నంబర్ 144 నుంచి 159,163,168 నిషేధిత జాబితాలో ఉన్నట్టు గుర్తించారు. రూ.15కోట్లు వసూలు చేసి మోసం చేశారని బాధితులు నిర్వాహకులపై ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేపట్టారు.

వైద్య దంపతులకు బిల్డర్ బురిడీ

బంజారాహిల్స్‌కు చెందిన ఆత్రేయ రియల్ ఇన్‌ఫ్రా నిర్వాహకుడు ఎం శ్రీనివాసవర్మ, నిజామాబాద్‌కు చెందిన వైద్యుడు అప్సింగీకర్ రాఘవేంద్రకు పరిచయమయ్యాడు. తమకు సదాశివపేట్‌లో 2.10 గుంటల స్థలం ఉందని, అందులో విల్లాలు నిర్మిస్తున్నానని నమ్మించాడు. వైద్యుడు తన భార్య పేరుపై 1300 గజాలు కొనేందుకు అగ్రిమెంట్ చేసుకొని రూ.80 లక్షలు చెల్లించాడు. బ్యాలెన్స్ చెల్లిస్తామని రిజిస్ట్రేషన్ చేయాలని బిల్డర్‌ను కోరుతున్నా వాయిదా వేస్తూ వచ్చాడు. దీనిపై ఆరా తీయగా చాలా మందిని మోసం చేశాడని, మాదాపూర్ పీఎస్‌లో కేసులున్నట్టు తెలుసుకున్నాడు. దీంతో వైద్యుడు సీసీఎస్‌లో ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేపట్టారు.

ఆగస్టు 2న బ్రహ్మాండమైన విడుదల

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | ఎఎఎ - అమీర్‌పేట్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | మీరజ్ సినిమాస్ - ఐడిఎల్ | లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మీరజ్ సినిమాస్ - చందానగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట | లక్ష్మీనరసింహ - మియాపూర్ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR సిఐఆర్ - ఎర్రమంజిల్ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | జెపి ఎ/సి - చందానగర్
PVR ఐకాన్ - మూసారంబాగ్ | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | షా కాంప్లెక్స్ - చింతల్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | సినీమార్ట్ - ఆర్.సి.పురం
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | INOX సత్యవెక్టిస్ మాల్ - కవాడిగూడ | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఐపీ స్క్వేర్ - ఉప్పల్
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | AMR ఎఎంఆర్ - మౌలాలి | టివోలి ఎ/సి - సికింద్రాబాద్
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ | జిపిఆర్ - కూకట్‌పల్లి
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | మరియు మీ అభిమాన థియేటర్లో
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ

BLOCKBUSTER నేడే చూడండి

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | తారకరామ - కాచిగూడ 11.15,6.00PM | SVC లక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.30,6.30PM
ముకుంద ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00 | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30PM | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
AMB ఎఎంబి- గచ్చిబౌలి 10.05,1.15,4.40,7.10,7.30, 10.10,10.35, తమిళ్: 10.20,4.20
ఎఎఎ - అమీర్‌పేట్10.35 1.40,4.35,7.35,10.30 తమిళ్: 4.25
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
ఏషియన్ సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.35,1.30,4.30,7.35,10.35
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.40
ఏషియన్‌రాధిక - కాప్రా 10.40,1.35,7.40,10.45 తమిళ్ : 4.40PM
జెపి ఎ/సి - చందానగర్ 10.35,1.30,4.30,7.35,10.35
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15,9.30
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.45,7.40,10.40
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.35,1.30,4.30,7.35,10.35
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.45,5.15,10.45PM తమిళ్ : 2.30,8.00PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.30,1.40,4.50,8.00,11.00
PVR సెంట్రల్ - పంజాగుట్ట 10.30 1.40,8.00 తమిళ్: 4.50,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,1.20,4.30,7.40,10.50
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.00 తమిళ్: 10.00,7.35PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.00,1.10,4.20,7.30,10.40
PVR సిఐఆర్ - ఎర్రమంజిల్ 10.10,1.20,4.30,7.40,10.50
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.20,1.10,4.20,7.30,10.40
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.30,7.50, తమిళ్: 10.20,4.40,11.00
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.30,1.40,4.50,8.00,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.10,1.20,4.30,7.40,10.50
PVR ఎస్2 - మల్లాపూర్ 10.00 1.10,4.20,7.30, తమిళ్: 10.40PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.35,10.30 తమిళ్ : 7.30PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 10.30,1.30,4.30,7.30,10.30 తమిళ్ : 7.30PM
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 10.30,1.30,4.30,7.30,10.30 తమిళ్ : 8.05PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30 తమిళ్ : 7.50PM
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ 11.15,2.15,5.15,8.15,11.15
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
మీరజ్ సినిమాస్ - ఐడిఎల్ 11.00,2.00,5.00,8.00,11.00
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
అపర్ణ సినీమాస్ - నల్లగండ్ల 11.00,1.55,4.50,7.50 10.20 తమిళ్: 8.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,2.00,5.00,8.00,11.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.20,1.25,4.30,7.30,10.40
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.20,1.25,4.30,7.30,10.40 తమిళ్ : 4.00,9.50PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.10,4.30,7.40,10.40
INOX సత్యవెక్టిస్ మాల్ - కవాడిగూడ 10.30,1.35,4.40,7.45,10.50
INOX అశోక - వై.జంక్షన్ 10.30,1.15,4.20,7.25,10.30
ఎఎంఆర్ - మౌలాలి 10.15,1.00,4.00,10.00 తమిళ్: 10.30,4.30,7.30,10.30
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.15,1.00,4.00,7.00, 10.00 తమిళ్: 5.00PM
MOVIETIME స్కైమాల్ - సనత్‌మాల్ 10.15,1.00,4.00,7.00,10.00
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,11.30,2.15,5.00, 7.45,10.30 తమిళ్: 5.15PM
ఏషియన్ స్క్వేర్ - ఉప్పల్ 10.50,1.45,4.35,7.25,10.30
టివోలి ఎ/సి - సికింద్రాబాద్ 10.30,1.20,7.40,10.50
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 10.45,4.45,7.30,10.30
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.201.15,4.15,7.00,10.15
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 2.15,9.15PM | రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | శ్రీరమణ 70 - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00 | శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 | సెవ్వెషన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.30,2.45,6.15,9.30 | సలేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
హుషార్ ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15 | తాక్కూలి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00 | సాయిరామ్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00 | రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.00,9.00 | శివరంజని ఎ/సి - ఇన్నాపూర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరాములు ఎ/సి - మసాపేట్ 11.30,2.30,6.30,9.30 | అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00 | శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సాయిపుణ్య ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00 | జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00 | వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00 | ప్పష్ణ 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.00,6.00,9.00 | వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.00,9.15 | జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS LLP

SUPER HIT... నేడే చూడండి
MULTIPLEX RATE 150/- SINGLE SCREEN RATE 110/- 80/- 50/-

సప్తగిరి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.20,9.15 | అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
తాక్కూలి ఎ/సి - ఇసిఐఎల్ 11.30,2.30,6.30,9.30 | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.50,9.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.05,7.20 | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.55,7.20 | డి.ఎస్.ఎల్-ఉప్పల్ 2.10,10.35 | ఎఎఎ - అమీర్‌పేట్ 1.35,7.20
PVR సెంట్రల్‌మాల్- పంజాగుట్ట 4.05,10.20 | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.35,7.30,10.40 | మంత్రామాల్ - అత్తాపూర్1.45,11.00 | ఎఎంబి -గచ్చిబౌలి 1.30,7.25
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్ 1.40,7.00 | ఎం.పి.మాల్- కాచిగూడ 1.00,7.10 | సుధ ఎ/సి - శాలిబండ | సినీప్లానెట్ - కొంపల్లి 5.00,10.35
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 2.05,8.00 | INOX సత్యవెక్టిస్ - కవాడిగూడ 10.35,7.40,10.50 | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 1.50 | ఎంక్యూబ్- అత్తాపూర్ 10.35,7.45
PVR గలేరియా - పంజాగుట్ట 1.40,10.50 | INOX అశోక - వై.జంక్షన్ 10.50,6.20,10.40 | మీరజ్ - ఐడిఎల్ 1.10,7.30 | సినీమార్ట్- ఆర్.సి.పురం 4.40,10.35
PVR పివిఆర్- ఎర్రమంజిల్ 1.20,7.20 | AMR ఎఎంఆర్ - మౌలాలి 1.15,4.15 | మీరజ్ - చందానగర్ 1.00,7.30 | రాధిక- కాప్రా 10.45,1.40
PVR మూసారంబాగ్ 1.10,7.10 | MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్.30,8.00 | రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి 4.10,10.50 | అపర్ణ సినీమాస్-నల్లగండ్ల 2.10,5.10
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి1.10,10.30 | MOVIETIME